ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం । 27 । సెప్టెంబరు । 2025 । పేజీలు 6



## జాతీయ రహదారులను ఆనుకొని ఉన్న గ్రామాలు, ఆలయాలే టార్గెట్

ఎస్పీ ఎం రాజేష్ చంద్ర

2

# సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతిక ఐలమ్మ

కలెక్టర్ సాంగ్వాన్



3

# అప్పు కడతారా చస్తారా?




చోళ ఫైనాన్స్ వేధింపులు

యువకుల ఆత్మహత్యాయత్నం

అధిక వడ్డీలతో సామాన్యుల ఉసురుతీస్తున్న సంస్థ

భిక్కనూరు సెప్టెంబర్ 26( ప్రజజ్యోతి)
కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన నారిగల్ల స్వామి మరియు గెల్లు నవీన్ అనే యువకులు చోళ అనే ప్రైవేటు సంస్థ నుండి చేరోక మూడు లక్షల రూపాయలు అప్పుగా తీసుకోగా, ఇప్పటికే రెండున్నర లక్షలు కట్టినప్పటికీ ,అధిక వడ్డీలతో కలిపి మళ్ళీ మూడు లక్షలు కట్ట వలసిందిగా ఒత్తిడి చేస్తున్నారని,తాము వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నామని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటను సైతం నష్టపోయి కష్టాల ఊబిలో ఉన్నామని ఎంత చెప్పినా వినకుండా కొంత గడువు ఇమ్మని అడిగినప్పటికీ వినిపించుకోకుండా నిరంకుశంగా మాట్లాడుతూ, వేలాపాల లేకుండా కార్లలో వచ్చి బెదిరింపులకు గురి చేస్తూ, ఇంట్లో ఉన్న ఆడవారిని కూడా మాటలతో ఇబ్బంది పెడుతున్నారని, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గేలు నవీన్ ఇల్లు పూర్తిగా కూలిపోయి ఉండడానికి నిలువనీడ లేకుండా ఉన్నామని మొరపెట్టుకున్న వినకుండా రోడ్లమీద ఉండండి మాకు అవసరం లేదు అని మొండి వైఖరితో మాట్లాడి, పదిమంది ముందు పరువు తీసారని మేము కట్టము అనట్లేదు కాస్త సమయం అడిగితే కూడా ఇవ్వకుండా అక్టోబర్ 5వ తారీఖున గ్రామంలో వారి ఇరువురి పైన గ్రామంలో టంక వేయించి ఇల్లు, భూములు జప్తు చేస్తామని, అదే కాకుండా ఎక్కువగా మాట్లాడితే కలకత్తా జైల్లో వేసి కనిపించకుండా చేస్తామని బెదిరించడంతో భయాందోళనకు గురై మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పొలానికి చల్లే పురుగుల మందును తాగేందుకు యత్నిస్తున్న యువకులను అటుగా వెళుతున్న ప్రజాజ్యోతి రిపోర్టర్ ఏం చేస్తున్నారు అని నిలదీయగా, వారికి జరిగిన అవమానాన్ని వారు “ప్రజాజ్యోతి”తో మొరపెట్టుకున్నారు. ఎక్కడ న్యాయం జరుగుతుందో తెలియక ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని కన్నీరు పెట్టుకుంటూ, తమకు న్యాయం చేయవలసిందిగా పత్రికాముఖంగా కోరారు. విలేఖరి మాట్లాడుతూ మా పత్రిక ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని మనోధైర్యాన్ని నింపి స్వామి, నవీన్ లను వారి కుటుంబ సభ్యులకు అప్ప చెప్పడం జరిగింది.ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే అధికారులు తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాల్సిందిగా “ప్రజాజ్యోతి”పత్రిక కోరుతుంది.



## బాసర గోదావరి బ్రిడ్జిని పరిశీలించిన పోలీస్ కమిషనర్

5

# జాతీయ రహదారులను ఆనుకొని ఉన్న గ్రామాలు, ఆలయాలు టార్గెట్

## అధికారులు పూర్తి బాధ్యతగా ఉండాలి

**పొరపాట్లు జరిగితే చట్టపరమైన చర్యలు**

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



సదాశివనగర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)
అధికారులు ఎన్నికల ప్రక్రియలో పూర్తి బాధ్యత యుతంగా ఉండాలని పొరపాట్లు జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలం మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో జరుగుచున్న ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగాలంటే పూర్తి అవగాహన ఉండాలని శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకొని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో సంతోష్ కుమార్,తాసిల్దార్ సత్యనారాయణ, మండల విద్యాధికారి యోసఫ్, మండల పంచాయతీ అధికారి సురేందర్ పాల్గొన్నారు

## అవినీతి రహిత ఎన్నికల నిర్వహణ: ఎంపీడీవో

భిక్కనూరు సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని రైతు వేదికలో శుక్రవారం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి మండల కేంద్రంలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో పకడ్బందీగా వ్యవహరించాలని, ఎటువంటి అవినీతికి, అవకతవకలకు చోటు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ,ఎన్నికల అధ్యక్ష అధికారులకు ఈరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి నియోజకవర్గంలోని పాల్వంచ మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ ఈ సందర్భంగా పాల్వంచ మండల పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా రాజా గౌడ్ ను నియమించారు. సందర్భంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగట్టారు ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను తుంగల తొక్కి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

## వరద బాధితులను ఆదుకోండి

సదాశివనగర్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి). కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రోడ్లు, చెరువులు తెగిపోయి వాటిని పరిశీలించిన సీఎం తమ కష్టాల నుంచి గట్టెక్కిస్తారని ఆశించిన రైతులకు నిరాశ మిగిలిందని సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు వస్తున్నారని తెలిసి రైతులు ఎంతో సంబరపడ్డారు. తీరా ముఖ్యమంత్రి ఒక రోడ్డును పరిశీలించి వరద బాధితులు ఆదుకుంటామని ప్రకటించి వెళ్లిపోయి మూడు వారాలు గడుస్తున్న మూడు పైసలు కూడా విడుదల చేయకపోవడం పట్ల ప్రజల ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 30 వేల పైచిలుకు ఎకరాల్లో పంట నష్టం జరిగిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండటం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు.ఇవే కాకుండా నాగిరెడ్డిపేట మండలం ఎంకంపల్లి,లింగాల,తాండూర్, ఎర్రారం,జలాల్పూర్, వాడి, చినూర్ గోపాల్పేట్,బంజారా తండా, లింగంపల్లి ,మాటూర్, మాసంపల్లి, ఆత్మకూర్, సదాశివ నగర్ మండల్ మల్లుపేట్ గ్రామ తదితర గ్రామాల్లో మంజీరా కలవల్ల ఇప్పటికి వరి పొలాలు నీళ్లలో ఉన్నాయని అయినా పట్టించుకునే నాథుడు లేడని ఆయన పేర్కొన్నారు. రామారెడ్డి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథరెడ్డి ,గాంధారి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శివాజీ రావు, కాలభైరవ స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు సతీష్ గుప్తా ,జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్ ,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలింగం, గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఠా సభ్యుల్లో ఇద్దరు అరెస్ట్

## ఎస్పీ ఎం రాజేష్ చంద్ర

భిక్కనూరు, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని జాతీయ రహదారి 44 ని ఆనుకుని ఉన్న గ్రామాలను, ఆలయాలను టార్గెట్ చేస్తూ, అంతర్రాష్ట్ర దొంగల ముఠా రెక్కీ నిర్వహించి, అర్ధరాత్రులు దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఇటీవల బస్వాపూర్ లోని పెద్దమ్మ ఆలయంలో, ఐదు వేల రూపాయలు చోరీకి గురవగా, అదే గ్రామంలో ఎల్లమ్మ ఆలయంలో వెయ్యి రూపాయలు, ముత్యాలమ్మ ఆలయంలో వెయ్యి రూపాయలు హుండీలను ధ్వంసం చేసి నగదు అపహరించడం జరిగింది.ఇట్టి విషయమై బిక్కనూరు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులను ఛేదించడానికి ఎస్పి రాజేష్ చంద్ర ఉత్తర్వుల మేరకు ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేయగా, ఈ దొంగతనాలు చేసిన వారు అంతర్రాష్ట్ర ముఠాలోని దొంగలుగా గుర్తించి ఇద్దరినీ అరెస్టు చేయగా ఒకరు పరారీలో ఉన్నారు. వీరిని విచారించగా %ూ% 1 గాంధారి సత్యం, %ూ%2సయ్యద్ సమీర్, %ూ%3 అహ్మద్



పటాన్ పరారీ లో ఉన్నాడు.వీరి వద్ద నుండి ఒక ఆటో, రెండు సెల్ ఫోన్లు, 5000 రూపాయల నగదు, ఆలయాలకు సంబంధించిన వెండి వస్తువులను రికవరీ చేశారు. ఆలయంలోని సీసీ కెమెరాలు ఆధారంగా వీరిని పట్టుకోవడం జరిగిందని, పరారీలో ఉన్న నిందితుడు కోసం స్పెషల్ టీం ఏర్పాటు చేశారు.నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బంది బిక్కనూర్ సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, సిసిఎస్ కానిస్టేబుల్స్ లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.

## కుంకుమ పూజ



రామారెడ్డి సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవమును పురస్కరించుకొని అష్టాదశ శక్తి పీఠాలను ప్రతిష్ఠించడం జరిగింది. ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది.ప్రతిరోజు అమ్మవారి అవతార అలంకారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది.ఐదవ రోజున అమ్మవారి అలంకారం లక్ష్మీదేవి అలంకారం సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.పూజ కార్యక్రమం తర్వాత భజన కార్యక్రమం, దాండియా ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో మహిళా మణులు,మాల ధార స్వాములు, కండువా స్వాములు,బాల స్వాములు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం గాంధీ యువజన సమాఖ్య పాలకమండలి ఆధ్వర్యంలో జరిపించారు.

## జనగామ లో కొనసాగుతున్న దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు

బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 26.
బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, జీవన్ రెడ్డి, శేఖర్, రాజు, దుర్గామాత సేవా సమితి సభ్యులు, పుర ప్రముఖులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బహిరంగ క్షమాపణ చెప్పాలి

**జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**

రామారెడ్డి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)
గ్రూప్ వన్ అభ్యర్థుల పట్ల ఆరోపణలపై కోర్టుకెళ్తాం



గ్రూప్ వన్ అభ్యర్థుల పట్ల ఆరోపణలపై, కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని శుక్రవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.3 కోట్లకు విక్రయాలు జరిగినాయి అని ఆరోపించిన కేటీఆర్,గత పది సంవత్సరాలు ఉద్యోగాలు ఇవ్వకుండా, ప్రజలను చైతన్యపరులను చేయకుండా, గొర్రెలను, బర్రె లను పంపిణీ చేసి "బాంచన్ దొర"అనే విధంగా దొరల పాలన కొనసాగించిన మీరు, ప్రజా ప్రభుత్వాన్ని బదనం చేయడానికి ప్రచారం మనకో..? సంవత్సరాల తరబడి ఒక్కపూట భోజనం చేసి, రాత్రిం బవళ్లు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారిని అవమాన పరుస్తూ చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామని, బహిరంగంగా క్షమాపణ చెప్పకుంటే కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు.

## తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం

సదాశివనగర్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఇక్కడ మంచి అవకాశాలున్నాయి వాటిని ఉపయోగించుకొని మంచిగా చదువుకోవాలని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపకులు కూడా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు విద్యార్థుల బాగుకోసం ఇంటివద్ద ఒక్క గంట సమయం కేటాయించి మీ పిల్లలు చదువుతున్నారా లేదా కాలేజీలో సార్లు ఏం చెప్పారు అనే విషయాలను అడిగి తెలుసుకోవాలి. కళాశాల ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణాఆదిత్య ఆధ్వర్యంలో తల్లిదండ్రుల అధ్యాపక సమావేశం నిర్వహించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




బీబీపేట్ మండల్


బాన్సువాడ ఆర్ సి


సదశివానగర్




కామారెడ్డి రూరల్..



# సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతిక ఐలమ్మ

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26. (ప్రజాజ్యోతి) చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. ఆమె బానిసత్వాన్ని బద్దలుకొట్టి సమాజానికి చైతన్యం అందించిన వీరనారి" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, ఆర్.ఐలు నవీన్, కృష్ణ, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26. (ప్రజాజ్యోతి).**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక అని బహుజన సమాజానికి ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, శ్రీకాంత్, స్వామి, పవన్, అశ్వక్, నరేష్, టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు శివరాములు, శంకర్, రజక సంఘం నాయకులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విప్లవ యోధురాలు, చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కిష్టాపూర్ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయికి వరకు ఆమె జ్ఞాపకార్థం పూలమాలలు, ర్యాలీలు, సభలతో ప్రజలు ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొంబాయి రాము మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని గుర్తు చేసుకుంటూ, స్థానిక నాయకులు, విద్యార్థులు, మహిళా సంఘాలు ఆమె విప్లవాత్మక చరిత్రను వివరిస్తూ ప్రసంగించారు మహిళలు, ముఖ్యంగా అణగారిన వర్గాల వారు, తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో ఎంపీ మాజీ ఎంపిటిసి అంజయ్య సాయిలు ,బాబురావు మాజీ సర్పంచ్, పుల్లేని పేరయ్య, తదితరులు పాల్గొన్నారు .

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 26**

బిబిపేట్ మండల కేంద్రంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా రజకులు అందరూ కలిసి ప్రధాన వీధుల గుండా ఐలమ్మ పాటలతో ఊరేగింపుగా వెళ్లి ఆయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాటానికి స్ఫూర్తిదాత అని పోరాట స్ఫూర్తినీ నింపిన మహనీయురాలని ఆమె త్యాగం ఆమె సేవలు మరువలేనిదని స్మరించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు రజక సంఘం సభ్యులు మహిళలు పుర ప్రముఖులు వివిధ పార్టీల అధ్యక్షులు నాయకులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సదశివానగర్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని అన్నారు. సాయుధ పోరాటంతో పెత్తందారు అణిచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలని సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండల కేంద్రంతో పాటు ఇస్రోజీవాడి గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆమె విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని అన్నారు సాయిధ పోరాటంతో పెత్తందారు అరచేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలని సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ రూరల్**

సెప్టెంబర్, 26 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండలం తాళ్ల రామడ్గు, చిన్న వాల్గొట్ గ్రామాలలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 130వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రజక సంఘం వైస్ ప్రెసిడెంట్ అల్వాల దేవయ్య మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కృషిచేసిన మన వీరనారి అని అన్నారు. రజక ఐక్యవేదిక యువజన కమిటీ ప్రధాన కార్యదర్శి బండి నరేష్ మాట్లాడుతూ.. 1885- 1895 తొలి భూ పోరాటానికి నాంది పలికిన తెలంగాణ ఉద్యమకారిని వీరవనిత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో తాళ్ల రామడ్గు సంగం సభ్యులు రాములు, ఆనంద్, బాబు, గంగాధర్, దాస్, రాజన్న, రాజేష్, బాకారం రవి, నక్క రాజేశ్వర్, భాకారం సంతోష్, రాకేష్, నర్సయ్య, రాజలింగం, కొండూరు రజక సంఘం బండి అంజయ్య, గంగాధర్, హరీష్ మహేష్, రాము, సుబ్బు, రాహుల్, మైలారం గంగాధర్, కంఠం గంగాధర్, గణేష్, నితిన్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల పై అధికారులకు శిక్షణ

బీర్కూర్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి
బీర్కూరు మండల కేంద్రంలోఎన్నికలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం ప్రోసిడింగ్ అధికారులకు మరియు అసిస్టెంట్ ప్రోసీడింగ్ అధికారులకు బీర్కూర్ రైతు వేదిక లో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎస్. అనిల్ కుమార్, ఎంపీడీఓ మహబూబ్, సూపర్ ఇండెంట్ భాను ప్రకాష్, మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవిమాత అలంకరణలో చిన్నారి

సదాశివనగర్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)



తెలంగాణ సాంప్రదాయంతో మహిళలు వస్త్రాల అలంకరణతో, తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి ఆడి, పాటలతో ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. కామారెడ్డి శ్రీకృష్ణపరివార కాలనీలో బతుకమ్మతో దేవిమాత అలంకరణతో చిన్నారి రిషిక అందర్నీ ఆకట్టుకుంది.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):



అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఫర్మల్ల తాండ నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లను నింపుకొని తరలిస్తుండగా మండలంలోని జప్తిజానకంపల్లి గ్రామం వద్ద పోలీసులు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి మాలోత్ వినోద్,లాల్ సింగ్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను మాజీ జెడ్పిటిసి తానాజీ రావు ఘనంగా ప్రారంభించారు. శివ సాయి మెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి 20 జట్లు పాల్గొంటున్నాయి.ప్రారంభ మ్యాచ్లో పెట్ సంగెం జట్టు %-% సోమారం తండా జట్టు మధ్య హెూరాహెూరీ పోరు సాగింది. క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ తానాజీ రావు మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు మరలాలని సూచించారు. క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా మారడమే కాకుండా, సామాజికంగా స్నేహభావం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు.క్రీడలను నిర్వహిస్తున్న యువతను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తూర్పు రాజులు, మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్, బి. నారాగౌడ్, సంఘని బాబా, సుభాష్, శ్రీనివాస్ నాయక్, మురళీకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల పీఓలకు శిక్షణ




గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలం రైతు వేదికలో శుక్రవారం గ్రామపంచాయతి ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. మండల వ్యాప్తంగా నియమించిన 96 మంది పీఓల్లో 92 మంది శిక్షణకు హాజరయ్యారు.ఎంపీడిఓ రాజేశ్వర్, ఎంఈఓ శ్రీహరి, టీఓటీలు శ్రీహరి, స్వామి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన విధానాలు, జాగ్రత్తలపై సూచనలు అందించారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటు విలువైనదని, చిన్న తప్పిదం కూడా సమస్యలకు దారితీయవచ్చని అధికారులు హెచ్చరించారు. పీఓలు తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు.

## పోచారం హనుమాన్ మందిరానికి అలారం మైక్ సెట్ వితరణ

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండలంలోనే పోచారం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి మందిరానికి గ్రామ మాజీ సర్పంచ్ కలాలి నర్సాగౌడ్ శుక్రవారం అలారం మైక్ సెట్ ను వితరణ చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ప్రతి గంట గంటకు అలారంతో కూడిన వివిధ రకాల దైవభక్తి శ్లోకాలు గ్రామస్తులకు వినిపించేలా మైక్ సెట్ ను ఆయన గ్రామాభివృద్ధి కమిటీకి అందజేశారు.సుమారు 45 వేల విలువగల మైక్ సెట్ ద్వారా గ్రామస్థులు భక్తి మార్గంలో నడిపించడానికి ఈ అలారం ఎంతో ఉపయోగపడుతుందని,ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంచి మనసుతో దృఢ సంకల్పంతో ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ముందుకు వచ్చిన నర్సాగౌడ్ ను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాబురావు,గ్రామ కమిటీ సభ్యులు పుండరీకం, సంగమేశ్వర్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్,నాయకులు మోహన్ రెడ్డి, సత్య గౌడ్,శ్రీనివాస్,నర్సింహారెడ్డి, జగన్ రెడ్డి,రమేష్,బాలకృష్ణ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పీవోలకు శిక్షణ

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకుడు అశోక్ పోలింగ్ నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు,విధి విధానాలు,మెలకువలపై ,ఓటరు ఓటు వేసే విధానం గురించి వారు సమగ్రంగా వివరించారు. బ్యాలెట్ బాక్స్ ఓపెనింగ్, సీల్ చేయడం గురించి వారు అవగాహన కల్పించారు.సర్పంచ్,వార్డు సభ్యులకు వేర్వేరుగా బ్యాలెట్ పత్రాలు ఉంటాయని వాటిని ఓటర్లకు వివరించాలని పిఓలకు సూచించారు.ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ముందు నుంచి కౌంటింగ్ వరకు ప్రతి ప్రక్రియ నిర్వాహకులకు పూర్తి స్థాయిలో తెలిసి ఉండాలన్నారు. ప్రతి ఒక్క అధికారి ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండి ఎప్పుడికప్పుడు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అలసత్వం లేకుండా పని చేయాలని సూచించారు.నామినేషన్ స్వీకరణ, అభ్యర్థుల పరిశీలన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో జాగ్రత్తలు, పోలింగ్ సిబ్బంది కేటాయింపు, కౌంటింగ్ విధానం ఫలితాలు ఒకట వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలితకుమారి,ఎంపీవో ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పనితీరులో లోపాలు సరిదిద్దుకోవాలి

గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజు స్టాఫ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఐబి, బిఎల్, ఎస్ఎన్, ఎన్పిఎ, ఫామ్, నాన్ ఫామ్, ఎంటర్ప్రైజెస్ వంటి అంశాలపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీఎం ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ప్రతి విభాగం పనితీరు సమీక్షించడం ద్వారా లోపాలను సరిదిద్దుకోవడంతో పాటు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో క్రమశిక్షణతో పాటు పారదర్శకత ఉండాలని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు."తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం వల్లే విద్యా వ్యవస్థ విజయవంతమవుతుంది. మీ పిల్లల ప్రగతికి మీరు చూపే ఆసక్తి ఎంతో ముఖ్యం. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, నైపుణ్యాల పెంపుదల కోసం కళాశాల కృషి చేస్తోంది" అని ప్రిన్సిపాల్ తెలిపారు. కొందరు విద్యా ప్రమాణాలు మెరుగవుతున్నాయని అభినందించగా, మరికొందరు మరింత కౌన్సిలింగ్, మార్గనిర్దేశనం కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.రాజగోపాల్, ఎన్.లక్ష్మణ్, జెట్టి విజయకుమార్, ఎల్.శ్రీధర్, కె.రమేష్, కె.వెంకటస్వామి, డి.సరిత, కె.సుజాత, స్వప్న, సంభాజీ, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. కళాశాల



ప్రాంగణం పూలతో కళకళలాడగా, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు, అధ్యాపకులు అలంకరించిన బతుకమ్మలను కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తరువాత విద్యార్థులు, లెక్చరర్లు కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడి, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళా అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా నృత్యం చేయడం విశేషం.ప్రిన్సిపాల్ గంగారాం మాట్లాడుతూ %-% "ఇలాంటి పండుగలు మన సంస్కృతిని, సంప్రదాయాన్ని నిలబెట్టి, విద్యార్థుల్లో సామూహిక చైతన్యం పెంపొందించేందుకు తోడ్పడతాయి" అని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 27 నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు దసరా సెలవులు ఉంటాయని ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను వెల్లడించారు.కార్యక్రమం అనంతరం బతుకమ్మను కళాశాల ప్రాంగణంలోని కుంటలో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్తో పాటు కళాశాల అధ్యాపకులు, బోధన%-%బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీలను పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తులు అరెస్ట్

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):
ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులు నాగిరెడ్డిపేట మండలంకు చెందిన వ్యక్తి నుంచి కూలీలను పంపిస్తానని డబ్బులు తీసుకోని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంనాగిరెడ్డిపేట్ మండల కేంద్రంకు చెందిన ఇటుక వ్యాపారి అయినా నాదెండ్ల వెంకట్ రావు వద్ద 2024 సంవత్సరంలో ఒడిశాకు చెందిన సాంబ,లింగం,కలియా,పురణ్ లు కలిసి ఇటుక తయారు చేసే కూలీలను ఒడిశా నుంచి పంపిస్తామని చెప్పి 7 లక్షల 22 వేల 900 వందల రూపాయలను తీసుకోని కూలీలను పంపించకుండా మోసం చేయడంతో ఆసిఫాబాద్ జిల్లాలో పని చేస్తున్నారన్న పక్కాసమాచారం మేరకు పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి సాంబ,కలియాలను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.




## పోతంగల్ కలాన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జయంతి సందర్భంగా సర్పంచ్ అఖిల్ పటేల్ బాల్రాజ్, చాకలి కిషన్, సందీప్ గడ్డమీది, శ్రీకాంత్, కాశీరాం, బాలకిషన్, యువత సభ్యులు ప్రతాప్, దత్త గౌడ్, రమేష్ తదితరులు ప్రత్యేకంగా హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి గురించి ప్రస్తావించి, ఆమె స్ఫూర్తి ప్రజల్లో న్యాయం కోసం పోరాడే ధైర్యాన్ని నింపుతుందని తెలిపారు. యువత ఐలమ్మ త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.వేడుకల్లో రజక సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోతంగల్ కలాన్‌లో దసరా ఉత్సవాల్లో శ్రీ లక్ష్మి దేవి అవతారం

గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. ఉత్సవాల 5వ రోజు శ్రీ లక్ష్మి దేవి అవతారంలో అమ్మవారిని 5 లక్షల రూపాయలతో లంకరించడం విశేషం.కళాత్మకంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల హారతుల మధ్య ఘనంగా వేడుకలు కొనసాగాయి.ఉత్సవ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో దుర్గామాత

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):



దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగిరెడ్డిపేట మండలం లో మహాలక్ష్మి అవతారంలో దుర్గామాత భక్తులుకు దర్శన మిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి వైభవంగా పూజలు నిర్వహించారు. మండలం లోని చీనూర్,కిచ్చన్నపేట గ్రామాల్లో శుక్రవారం కుంకుమార్చన, సామూహిక సత్యనారాయణ వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేదమూర్తులైన బ్రహ్మణోత్తమల మంత్రోచ్ఛరణ మధ్య చీనూర్ లో కుంకుమార్చన, కిచ్చన్నపేట లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. ఈ సందర్భంగా తమ పసుపు కుంకుమలను చల్లగా కాపాడాలని, పాడిపంటలు పుష్కలంగా పండాలని మహిళలు అమ్మవారిని వేడుకున్నారు.

## పట్టు చీరలు అందజేత

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం లోని ఇస్రోజివాడి వివిధ గ్రామాలకు దుర్గా మత మండపాలకు పట్టుచీర అందజేత ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మవారు మండపానికి పట్టుచీరలు అందజేత ఇవ్వడం జరుగుతుంది దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా కామారెడ్డిలోని పేద గ్రామాల్లో దుర్గ మాత భక్తులకు దర్శనమిచ్చింది ఈ సందర్భంగా అమ్మవారికి వైభవంగా పూజలు నిర్వహించారు మండపాలను కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి గారు పట్టుచీరను అందజేశారు

## బతుకమ్మ సంబరాలు

భిక్కనూరు ,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండల సమైక్యలో శుక్రవారం ఈసీ సమావేశం మండల సమైక్య అధ్యక్షురాలు అధ్యక్షతన జరిగింది. అర్హత గల సభ్యులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అదేవిధంగా పాడి పశువుల కు సంబంధించిన రుణాలు ఇవ్వాలని చర్చించడం జరిగింది. ఏపీఎం సాయిలు, సీసీలు, డీఎంజీ అకౌంటెంట్స్ మరియు ఆపరేటర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమా అనంతరం బదిలీ అయిన సీసీలకు సన్మానం చేయడం జరిగింది.తర్వాత మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## మాలధారణతో అన్ని శుభాలే

బిక్కనూరు,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండల కేంద్రం లోని పాత హరిజనవాడలో గల దుర్గామాతా పూజా కార్యక్రమంలో, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..తొమ్మిది రోజులు మాల ధారణ వేయడం వల్ల అన్ని శుభాలే కలుగుతాయని, ఇంత మంది మాలాధారణ వేసిన భవానీలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ మరియు భవానీలు పాల్గొన్నారు.

# బాసర గోదావరి బ్రిడ్జ్ ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 26 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లాలో మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది వరద ఉధృతి పెరగడంతో, బాసర గోదావరి బ్రిడ్జ్‌ను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, శుక్రవారం పర్యవేక్షించారు. అనంతరం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద నీటికి దగ్గరగా వెళ్లరాదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 87126-59700లో పోలీసులను సంప్రదించాలని సూచించారు.



## క్షత్రియ మహిళల సామూహిక కుంకుమార్చన



ఆర్మూర్, సెప్టెంబర్ 26( ప్రజాజ్యోతి)
ఆర్మూర్ పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో దుర్గామాత మండపం వద్ద క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. ఆలయ పూజారి సత్యం పంతులు వేదమంత్రోత్సవాల మధ్య మహిళలతో కుంకుమార్చన చేయించారు. అంతకుముందు మహిళలు దుర్గామాతకు పూజలు చేసి హారతి ఇచ్చారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తి గీతాలు పాడారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు సంగీత ఖాందేష్, గటడి స్వాతి, డీజే సులోచన, ప్రమీల, సాత్ పుతె మంజుల, బొచ్కర్ వీణ, జయశ్రీ, సాత్ పుతె రూప, లత, పద్మ, అశ్విని, కవిత, సునీత, లలిత, రాజశ్రీ, మధులత, మమత, సోనాక్షి, అపూర్వ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

మాక్లూర్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రెండవ ఎస్ఐ మొగులయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని డీకంపల్లి గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవి , శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 26(ప్రజా జ్యోతి)
తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే లక్ష్యంతో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండలానికి చెందిన రైతులకు ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం, రుద్రూర్ ద్వారా ఆర్ డి ఆర్ -1200 వరి రకం విత్తనాలు సరఫరా చేయడం జరిగింది. సిరికొండ మండలంలో మొత్తం 36 ఎకరాలలో ఈ రకం వరి సాగు చేపట్టారు. తాజాగా శుక్రవారం సిరికొండ మండల కేంద్రానికి చెందిన కోల రాజేశ్వర రాజు పంట పొలాలను రుద్రూర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పరిశీలించారు.

## పేదల పార్టీ కాంగ్రెస్

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 26 (ప్రజా జ్యోతి)
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు కాంగ్రెస్ నాయకులు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఇళ్లు మంజూరు చేసినందుకు గాను నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి, వెల్మ భాస్కర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏఎంసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ...గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే గడ్కోల్ గ్రామానికి 41 ఇండ్లు మంజూరు చేసింది.

## దుర్గాదేవి ఉత్సవాల్లో కాంగ్రెస్ యువజన నాయకుడు

నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్, 26 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని న్యావానంది గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉత్సవాల ఐదవ రోజున గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు ఉమ్మాజీ నరేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి వచ్చి దుర్గాదేవి అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్, 26(ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దవాల్గోట్ గ్రామంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ కిసాన్ కేతు మండల అధ్యక్షుడు గాదరి నర్సారెడ్డి, నర్సింగ్, టీ.రామ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జె.నర్సారెడ్డి, రమేష్, గంగా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయిరెడ్డి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



నిజామాబాద్ రూరల్ : సెప్టెంబర్, 26(ప్రజా జ్యోతి)
సెవెంత్ బెటాలియన్ క్యాంపులోని దుర్గామాత ఆలయంలో కమాండెంట్ సత్యనారాయణ దంపతులు శుక్రవారం ఐదవ రోజైన మహాలక్ష్మి అవతారంలో ఉన్న అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుకున్నారు. నిత్యం ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో కిటకిటలాడుతుంది.



# తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన పండగ బతుకమ్మ

## రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రెట్లపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 26( ప్రజా జ్యోతి)

జిల్లా సమీకృతసముదాయ కార్యాలయంలో డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో శు క్రవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. గౌరమ్మకి పూజలు చేసి , బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యమైన మహిళలకు ఇష్టమైన పండగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం బతుకమ్మ పండగ అని అన్నారు. తెలంగాణ మహిళలు ఎంతో సంతోషంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మనదేశంలో అందులో మన రాష్ట్రంలో రంగురంగుల పువ్వులతో అలంకరించి చప్పట్లతో సాగనంపేది బతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన పండగ అని, ఇది పకృతి సౌందర్యాన్ని, స్త్రీల ఐక్యతను, పకృతి వనరుల సంరక్షణను చూచిస్తుందన్నారు. రంగురంగుల పువ్వులతో గౌరమ్మను పేర్చి, తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో జరుపుకొని చివరి రోజు పూలను నీటిలో వదులుతారు అన్నారు. ఈ పండగ స్త్రీల స్ఫూర్తికి, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించడం, పకృతి వనరులను కాపాడడం వంటి వాటికి ప్రాముఖ్యత నిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, డిఆర్డిఏ పీడీ సాయ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రామ్ చందర్, ఏఎంసీ డైరెక్టర్ బాగా రెడ్డి, రాజలింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోజన్న, ఐ సి టి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 27

ఇందల్వాయి మండల కేంద్రంలోని (గౌరారం)లింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి శుక్రవారం శ్రీ దుర్గామాతను దర్శించుకొని పూజలు నిర్వహించారు,గ్రామంలో పాడి పంటలతో పాటు రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రామంలో అమ్మవారిని 11 రోజులపాటు పూజలతో గ్రామమంతా భక్తిమయంలో పరవశించడం చాలా ఆనందంగా ఉంటుందన్నారు. శ్రీ దుర్గామాత తల్లి,అమ్మవారి దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు,మాలాధారణ వేసుకున్న స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

# వరిని పరిశీలించిన రుద్రూర్ పరిశోధన శాస్త్రవేత్తలు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 26(ప్రజా జ్యోతి)

వానాకాలం సాగులో రైతులకు నాణ్యమైన విత్తనమే ప్రధాన బలం అని శాస్త్రవేత్తలు తెలిపారు. నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండలం గోవిందపల్లి గ్రామంలో రైతులు వేసిన ఆర్ డి ఆర్-1200 వరి పంట పొలాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రుద్రూర్ పరిశోధన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు రమేష్, రాకేష్ సందర్శించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ..రైతులు నాణ్యమైన విత్తనం వాడితేనే దిగుబడి పెరుగుతుంది. పంటలలో పురుగు, తెగుళ్ల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పొలంలో బెరుకులు కోసి, గట్లపై గడ్డి లేకుండా చూసుకోవాలి. అప్పుడే పంటలు సమృద్ధిగా పండుతాయి అని సూచనలు అందజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఏ ఈ ఓ మధుసూదన్, రైతులతో కలిసి పంటను పరిశీలించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు, సమయానుకూల ఎరువుల వాడకం, సమగ్ర కీటక నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు.రైతులు మాట్లాడుతూ...శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పొలంలోకి వచ్చి సూచనలు ఇవ్వడం ఎంతో ఉపయోగకరం. ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కారం కోసం మార్గనిర్దేశం చేయడం వల్ల ధైర్యంగా సాగు చేస్తున్నాం అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంటల అభివృద్ధికి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు.

